


నల్లగొండను కైవసం చేసుకున్న కాంగ్రెస్

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి



# భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం

## ప్రతీ రౌండ్‌లో ఆధిక్యాన్ని కనబర్చిన చామల కిరణ్ కుమార్ రెడ్డి

## బిజెపి, బూరలను తిరస్కరించిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు


## కనిపించని బిఆర్ఎస్ మార్క్

**ప్రజాపక్షం/యాదాద్రి :** లోక్‌సాభ సాధారణ ఎన్నికల్లో భాగంగా భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి 2 లక్షల 22 వేల ఓట్ల మెజార్టీతో బారీ విజయం సాధించారు. కాగా సమీప ప్రత్యర్థి ఓటమి పాలైన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మాజి ఎంపి బూర నర్సయ్య గౌడ్ 4,01,513 ఓట్లతో రెండవ స్థానానికి పరిమితమయ్యారు. కాగా భారత రాష్ట్ర సమితి అభ్యర్థి క్యామ మల్లేశ్ 2,54,838 ఓట్లతో మూడవ స్థానానికి పరిమితమయ్యారు. మంగళవారం ఓట్ల లెక్కింపు మొదలైన తొలి రౌండు నుండి 23 రౌండ్ల వరకు ప్రతీ రౌండ్‌లో చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టమైన ఆధిక్యాన్ని కనబర్చారు. ఓట్ల లెక్కింపు పూర్తయిన అనంతరం మొత్తంగా 6,23,762 ఓట్లు సాధించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపిగా గెలుపొందినట్లుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నాటినుండి భువనగిరి నియోజకవర్గంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి కనబర్చారు. తనకు అత్యంత మిత్రుడైన చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి టిక్కెట్టు ఇప్పించడంతో పాటుగా ఆయన గెలుపు బాద్యతలను కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి అప్పగించి తన చతురతను చాటుకున్నారు. దీంతో తామె అభ్యర్థియైనట్లుగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహోదరులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు బాద్యతలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి ప్రచారం నిర్వహించి విజయం సాదించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందు నల్లగొండ జిల్లాలో తమ పట్టును ప్రదర్శించినట్లయింది.

**కాంగ్రెస్ పార్టీ భారి విజయోత్సవ ర్యాలీ...**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపును పురస్కరించుకుని భువనగిరి పట్టణంలో భారి విజయోత్సవర్యాలీ నిర్వహించారు. విజయోత్సవర్యాలీలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌లు పాల్గొన్న విజయోత్సవర్యాలీలో పట్టణంలోని ప్రధాన కూడళ్లవద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచాలు కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు పోత్నాక్ ప్రమోద్‌కుమార్, తంగెళ్లపల్లి రవికుమార్, మాజి మున్సిపల్ చైర్మెన్ బర్రె జహాంగీర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఈ గెలుపు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి అంకితం

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఘన విజయం సాధించడం సంతోషంగా ఉందని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరిలోని పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. భువనగిరి గడ్డ ఈ గెలుపు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి అంకితమని ఆయన అన్నారు. భువనగిరి కాంగ్రెస్ అడ్డ అని పార్లమెంట్ ప్రజలు నిరూపించారని, భువనగిరి పార్లమెంటులో చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించిన భువనగిరి ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. భువనగిరి అడ్డ మీద మరో సారి కాంగ్రెస్ గెలుపు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈ భూమి ,ఆకాశం ఉన్నత కాలం తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీని తెలంగాణ ప్రజలు మరువరని చెప్పారు. భువనగిరి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి సోనియాగాంధీ రుణం తీర్చుకున్నట్లు ఆయన చెప్పారు. భువనగిరి ఎంపీ గెలుపుకు కృషి చేసిన నాయకులకు అందరికీ తన తరపున కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానన్నారు. తన మీద నమ్మకంతో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల బాధ్యత అప్పగించిన అధిష్టానం నమ్మకాన్ని భువనగిరి ప్రజలు నిలబెట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే మందుల సామిల్, మున్సిపల్ చైర్మన్ పోదాంశెట్టి వెంకటేశ్వర్లు, సంధ్యారాణి, పిసిసి ప్రధాన కార్యదర్శి పోతన ప్రమోద్ కుమార్, డిసిసి మెంబర్ తంగరపల్లి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ఖిల్లా

## పార్లమెంట్ ఎన్నికలో హస్తం హవా

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి తిరిగి పూర్వ వైభవం వచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో మరింత పట్టు సాధించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కన్నా పార్లమెంట్ ఎన్నికల్లో హవాను మరింత కొనసాగింది.

సూర్యాపేట జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలు నల్గొండ పార్లమెట్ పరిధిలో ఉండగా తుంగతుర్తి నియోజకవర్గం భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గం మినహా కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. సూర్యాపేట నియోజకవర్గంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి స్వల్పమెజార్టీతో ఓటమి చెందారు. అసెంబ్లీ ఎన్నికల్లో పైచేయి సాధించిన కోదాడ, హుజూనగర్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే కొనసాగింది. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రాతినిధ్యం కోల్పోయిన సూర్యాపేట నియోజకర్గం పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫాంలో వచ్చింది. పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జ్ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆ పార్టీ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డికి 69,320 ఓట్లు మెజార్టీ అందించారు. ఇది ఇలా ఉంటే కోదాడ నియోజకవర్గంలో శాసన సభ్యురాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తమ్ పద్మవతి 95,737 ఓట్ల మెజార్టీ, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర నీటిపారుదలశాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రఘువీర్ రెడ్డి గెలుపును తన భుజాన వేసుకోని నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్ చార్జీగా వ్యవహరిస్తూ 1 లక్ష 5వేల 419 ఓట్ల మెజార్టీ వచ్చేలా కృషి చేశారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల పరిధిలో దాదాపు 72వేల ఓట్ల పై చిలుకు మెజార్టీ అందించారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో హస్తం హవా కొనసాగడంతో ఈ సునామీలో కారు, కమలం కొట్టుకుపోయి సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ఖిల్లాగా మారింది.



# కాంగ్రెస్ శ్రేణులకు ధన్యవాదాలు : ఎంఎల్ఎ బాలునాయక్

ప్రజాపక్షం/దేవరకొండ : నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో కమ్యూనిస్టులు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం శ్రమించి పని చేసి గెలుపులో భాగస్వాములు అయిన కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం దేవరకొండ నియోకవర్గ శ్రేణులకు ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఆయన ప్రజా పక్షంతో మాట్లాడుతూ రఘువీర్‌రెడ్డి విజయం కోసం పొత్తులో భాగంగా సిపిఐ, సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం నియోజకవర్గంలోని డిండి, దేవరకొండ, పిఏపల్లి, చందంపేట, చింతపల్లి, కొండమల్లేపల్లి, నేరేడుగొమ్ము, గుడిపల్లి మండలాల కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ఎంతో శ్రమించి గెలుపే లక్ష్యంగా పనిచేసి రఘువీర్‌రెడ్డికి 5,52,000మెజార్టీ రావడానికి కృషి చేసి గెలుపులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి బాలునాయక్ ధన్యవాదాలు తెలిపారు.



# చామల గెలుపుతో అంబరాన్నంటిన సంబరాలు



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపిగా భారీ మెజారిటీతో గెలుపొందడంతో మంగళవారం పట్టణ కేంద్రంలో నేతాజీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబరాన్నంటేల బాణసంచాలు, టపాసులు పేల్చి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఆ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మిగతా అనుబంధ సంఘాల నాయకులు కేకులు కట్ చేసి స్వీట్స్ పంచుకొని ప్రజలకు శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు తడక రమేష్, కౌన్సిలర్ భోగ విష్ణు భానుమతి, తడక గౌరీ శంకర్, అంకం పాండు, కర్నాటి బాలరాజు, గుండు ఉప్పలయ్య,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సీత సుధాకర్,పెంట నవీన్,కార్యదర్శి జింకల కుమార్,నూరేపల్లి రాము, పొలాది యాదగిరి,గంజి యుగెందర్,అంకం వినోద్,భోగ గణేష్,నరేష్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలూ తదితరులు పాల్గొన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కూటమి విజయ దంక మోగించి సార్ సిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని క్లీన్ స్వీట్ చేసి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా పట్టణ కేంద్రంలో పార్టీ జెండా ఎగురవేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యకర్తలు అధ్యక్షులు భైరు లక్ష్మయ్య ,మండల అధ్యక్షులు మీసాల నరసింహ,ఆకుల సత్యం,కుక్కల మహేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్యాలలో

ప్రజాపక్షం/చిట్యాల : భువనగిరి పార్లమెంట్ సీటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడం పట్ల నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం సంబురాలు జరుపుకున్నారు. కనకదుర్గ సెంటర్‌లో పెద్ద ఎత్తున బాణాసంచాను కాల్చారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. మిఠాయిలను పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అనుకూల నినాదాలను పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పోకల దేవదాసు, నాయకులు రెమిడాల లింగస్వామి, సిల్వేరు శేఖర్, కోనేటి కృష్ణ, ఎద్దులపురి కృష్ణ, షేక్ ఇబ్రహీం, మేడిశెట్టి ఉమాశంకర్, రెమిడాల మధుయాదవ్, దేశపాక రాజేష్, బోడ శ్రీను, బోడ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## చండూరులో



ప్రజాపక్షం/చండూరు : భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి 2లక్షల మెజార్టీతో గెలుపొందటంతో మంగళవారం చండూరులో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచ కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ , డాక్టర్ కోడి శ్రీనివాసులు, సాపిడి రాములు, పల్లె వెంకన్న, గంట సత్యం, భూతరాజు ఆంజనేయులు, బీమనపల్లి శేఖర్, ధర్మేందర్,గండూరి జనార్ధన్ , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటుషాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాపక్షం /నార్కట్ పల్లి : పట్టణంలో వెదురు బొంగుల వ్యాపారి పని చేసుకుంటుండగా కరెంటు షాక్ తగిలి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్ పల్లి పట్టణంలో నల్లగొండ రోడ్డు మార్గంలో నకిరేకల్ కు చెందిన జొర్రిగల శ్రీనివాస్ వెదురు బొంగుల వ్యాపారం చేస్తుండగా మంగళవారం దుకాణం వద్ద వుడ్ కటింగ్ మిషన్ తో వెదురు బొంగులను కట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు మిషన్ ద్వారా ఆయనకు రెండు కాళ్లకు కరెంట్ షాక్ తగిలి కింద పడిపోవడంతో అట్టి ఘటనను గమనించిన కుటుంబికులు 108 అంబులెన్స్ లో సమీపంలోని కామినేని హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కూతురు జోర్రీగల సాయి నవ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ అంతిరెడ్డి తెలిపారు.

# చామల గెలుపు భువనగిరి మలుపు

ప్రజాపక్షం/ శాలిగౌరారం : భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుతో భువనగిరి అభివృద్ధి బాటలో పయనిస్తుందని శాలిగౌరారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సమరం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ప్రయత్నించిన మండల నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో వేంచేసియున్న క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామివారికి మంగళవారం ఆలయ అర్చకులు హరీష్‌కుమారాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల్లో భాగంగా స్వామి వారికి పంచామృతాభిషేకం,108 తమలపాకులచే ఆకుపూజ,గంధ సింధూరము,పానకం,వడపప్పు,పండ్లు, నారి కేళము,పులిహోర,వడమాల,ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్య క్రమాలను నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ ఈవో టి.వెంకటచలపతి,కోదాటి వెంకట రమణా రావు,మంచాల శ్రీధర్, కోగంటి శ్రీరంగ రామానుజన్,దిగుంట్ల నాగరాజు,బండారు రాము,పాలవరపు సాయిలక్ష్మణ్,శ్రీను,వంశీకృష్ణ, యశ్వంత్, పాండురంగన్, జ్ఞానేశ్వర్‌హేమంత్,పద్మ,వెంకటనరసమ్మ,ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి,కిరణ్‌గౌడ్,రమేష్,ఉపేందర్ పాల్గొన్నారు.

# రఘువీర్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

ప్రజాపక్షం/పాలకవీడు : నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి మంగళవారం ప్రకటించిన ఎంపి ఎన్నికల ఫలితాల్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.వి సుబ్బారావు, ఎంపిపి భూక్యా గోపాల్‌నాయక్, జడ్‌పిటిసి మాలోతు బుజ్జిమోతీలాల్‌నాయక్‌లు రఘువీర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీకి 13949 మెజార్టీ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పొత్తులో భాగంగా సహకారం అందించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, మిత్రపక్షాలకు, మండల ప్రజానీకానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.మండలంలోని 27 గ్రామాల్లో ఏర్పాటు చేసిన 27 బూత్‌ల్లో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్,బిజెపి పార్టీల కంటే పైచేయి సాధించి ఐదన్నారు.జాన్‌పహడ్ గ్రామంలో అత్యధికంగా 905 ఓట్ల మెజార్టీ,బొత్తలపాలెం గ్రామంలో 727 ఓట్ల మెజార్టీ వచ్చినట్లు వారు తెలిపారు.రానున్న రోజుల్లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరుస్తామని,ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తామన్నారు.ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైస్ ఎంపిపి పిన్నెల్లి ఉపేందర్,ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నరసింహారావు, ఎంపిటిసి రమావత్ కవిత,నీమానాయక్‌లు ఉన్నారు.

# డిక్లరేషన్ ఫామ్ అందజేసిన అధికారులు

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి హనుమంతు జండగే డిక్లరేషన్ ఫామ్‌ను అందజేశారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, బీర్ల అయిలయ్య, నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ పోత్తంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నీడ్స్ అధ్యక్షుడి పాఠశాల పరిశీలన

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం ) : మండలం లోని రాయిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలను నీడ్స్ మంచి పరిసరాలు విద్య అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలను మూత్రశాలలు ఆట స్థలాన్ని మంచి నీటి సదుపాయాన్ని కరెంట్ ఫిట్టింగ్ పనులను చైర్మన్ దగ్గరుండి చేయించాలని అన్నారు.

# కౌంటింగ్ కేంద్రం ముఖం చూడని బిజెపి, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు

**అభ్యర్థులు రాకపోవడంతో నాయకులు, ఏజెంట్ల విస్మయం**

**11 గంటలకి కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయిన ఏజెంట్లు, నాయకులు**

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : పార్లమెంటు ఎన్నికలలో భాగంగా మంగళవారం భువనగిరి పట్టణ శివారులో ఉన్న అరోరా ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం ఎనిమిది గంటల వరకు భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేసిన వివిధ పార్టీల అభ్యర్థులు ఎవరు కూడా కౌంటింగ్ కేంద్రానికి రాలేదు. ఇందులో ప్రధానంగా బిజెపి పార్టీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్, మరో కొంత మంది కౌంటింగ్ కేంద్రానికి రావాల్సి ఉండగా ఎవరూ రాలేదు. కౌంటింగ్ కేంద్రానికి వారు రాకపోవడంతో అక్కడ ఉన్న ఏజెంట్లు, నాయకులు విస్మయానికి గురయ్యారు.

ఎన్నికల ఫలితాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ పెరుగుతుండడంతో ఉదయం 11 గంటలకు కౌంటింగ్ కేంద్రంలో కూర్చున్న పలు పార్టీల ఏజెంట్లు, నాయకులు బయటికి వెళ్లిపోయారు. బయటకు వచ్చిన వారు తమ పార్టీలకు వచ్చిన ఫలితాలను చూసి అనుకున్న ఓట్ల కంటే మెజార్టీ ఓట్లు కూడా రాకపోవడంతో నిరాశచెందారు. గెలుస్తామనే ఆశతో వచ్చిన నాయకులు, ఏజెంట్లు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు.

# సంజీవరెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) : ఆత్మకూర్‌లో వాటర్ ఫిల్టర్, వాటర్ కార్డుల దాత మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లంల సంజీవరెడ్డి పుట్టినరోజు సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ జె.నగేష్ ఆయనను కలిసి ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతగాని మల్లేశం, ఎద్దు వెంకన్న, ఎలగందుల శ్రీను, రంగ స్వామి రైతులు పాల్గొన్నారు.

# రఘువీర్‌రెడ్డి గెలుపుతో కాంగ్రెస్ సంబురాలు





వేములపల్లిలో

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి 5,52,659 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందడంతో కాంగ్రెస్ శ్రేణులు చౌరస్తాలో మంగళవారం సాయంత్రం బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కురి వేమన్‌రెడ్డి మాట్లాడుతూ నల్గొండ, భువనగిరి రెండు పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకొని నల్గొండ జిల్లా కాంగ్రెస్ కంచుకోట అని మరోసారి నిరుపన అయిందని అన్నారు. రఘువీర్‌రెడ్డిని గెలిపించిన నల్గొండ పార్లమెంట్ ప్రజలకు, కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు ఆయన ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కైసర్‌ఖాన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ్యానాయక్, మాజీ సర్పంచ్‌లు అందుగుల ముత్యాలు, లాలునాయక్, మాజీ ఉప సర్పంచ్‌లు గంధం సురేష్, చుండూరు వెంకటేశ్వర్లు, జాగటి భాస్కర్, వరికుప్పల శ్రీను, నందీశ్వర్, అశ్విన్‌రెడ్డి, బక్కలయ్య, తోటపల్లి వెంకటయ్య, సురేష్‌నాయక్, వస్రాం, టిజేఎస్ కిరణ్, అనిల్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వేములపల్లి :** నల్లగొండ జిల్లా పార్లమెంటు అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి అత్యధిక మెజారిటీ తో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన పార్లమెంటు ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ విజయం పై మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు మిఠాయిలు పంచిపెట్టుకొని డీజే సంబరాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాలికాంతారెడ్డి జిల్లా డిసిసి వైస్ ప్రెసిడెంట్ రావు ఎల్లారెడ్డి,మాజీ సర్పంచ్ లు నాగవెల్లి మధు,రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బుంగ వెంకన్న, ఎన్ ఎస్ సి ఐ రాష్ట్ర నాయకులు బొంగరాల వినోద్, మాజీ ఎంపిటిసి గంజి శ్రీనివాస్ నాయకులు పళ్ళ అశోక్,పగడాల నాగేష్, సైదులు, దైదప్రసాద్ బొమ్మర్ల గిరి పగడాల శ్రీను అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుల సంబురాలు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ విజయం సాధించడంతో మంగళవారం జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ నాయకులు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా బాణాసంచ కాల్చుతూ మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రామగిరి శివసాయి, జిల్లా నాయకులు ఎవి రావు, గుడిసె గౌతమ్, నాగార్జున, చరణ్, ఆకాష్, లింగ, హుస్సేన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి విజయోత్సవ ర్యాలీ

**ప్రజాపక్షం/గుండాల :** మంగళవారం వెలువడిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో ఎన్డీఏ కూటమి విజయం సాధించడంతో కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడబోతున్న తరుణంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మెజార్టీ సీట్లు రావడంతో మూడోసారి అధికారం చేపట్టబోతున్న నేపథ్యంలో శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో 8 స్థానాలలో బిజెపి అభ్యర్థులను గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. భారతీయ జనతాపార్టీపై నరేంద్ర మోడీ పై నమ్మకంతో మరోసారి అవకాశం కల్పించిన దేశ ప్రజలకు, మోడీ చేసిన సంక్షేమ పథకాలపై ఉన్న నమ్మకం ఈ ఎన్నికల్లో ఎంతగానో పనిచేసిందని రానున్న రోజుల్లో రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన అన్నారు.

## నాయకులకు కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/అనంతగిరి :** నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి విజయానికి కృషి చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కృజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం నుండి కాంగ్రెస్ పార్టీకి 9,596 ఓట్ల అధిక్యత రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చొరవ తీసుకుంటానని ఆయన తెలియజేశారు.

## అంబరాన్నంటిన సంబరాలు



**ప్రజాపక్షం/నందికొండ :** నల్లగొండ పార్లమెంట్ ఎన్నికలలో ఎంపి అభ్యర్థిగా పోటీ చేసిన కుందూరు రఘువీర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడం పట్ల నందికొండ మున్సిపల్ కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ శుభాకాంక్షలు తెలుపుతూ తమ వార్డు ప్రజలకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శిరీషమోహన్ నాయక్ మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ నుంచి ఎంపిగా పోటీ చేసిన కుందూరు రఘువీర్ రెడ్డి దేశంలోనే ఐదవ అత్యధిక మెజార్టీ సాధించారని, తద్వారా నందికొండ మునిసిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పిశెట్టి నరసింహారావు చిన్ని జనార్థన్ వెంకటేశ్వర్లు,లక్ష్మి,భవాని, నాగమణి, నవరత్న కుమారి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు గెలుపు.. టి టిడిపి నేతల సంబరాలు



**ప్రజాపక్షం/చండూరు :** ఆంధ్రప్రదేశ్‌లో మంగళవారం వెలుబడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో తెలుగుదేశం పార్టీకి భారీ మెజార్టీ రావడంతో చండూరులో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించుకున్నారు. తెలంగాణలో కూడ తెలుగుదేశం పార్టీని రానున్న రోజుల్లో బలోపేతం కోసం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి భువనగిరి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎండి షరీఫ్, అబ్బనబోయిన అంజయ్య యాదవ్, గంట అంజయ్య, బోడ బిక్షమయ్య, సింగిరికొండ అనిల్, అనంత సత్యనారాయణ, సాయం రాములు,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లిలో



**ప్రజాపక్షం/వేములపల్లి :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సాధించిన ఘనవిజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని జడ రాములు యువసేన ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంచలంచలుగా తెలుగుదేశం పార్టీని విస్తరించి తెలుగు పరిపాలన సాధించేవరకు నాయకులంతా కష్టపడి పనిచేస్తామని అన్నారు విజయానికి గుర్తుగా సీట్లు తినిపించుకొని బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నల్లగొండ జిల్లా ఇన్చార్జి దైద రాజు వార్డ్ మెంబర్ ఎర్ర మల్లయ్య యాదవ్, సైదులు జానీ బాలకృష్ణ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో



**ప్రజాపక్షం/కోదాడ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో టిడిపి అత్యధిక స్థానాలు విజయం సాధించడం పట్ల మంగళవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పూలమాలలు వేసి పెద్ద ఎత్తున గెలుపు సంబరాలను జరుపుకున్నారుఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేనీ సైదేశ్వరరావు మాట్లాడుతూ టిడిపికి ఘన విజయం అందించిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రజలకు అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో తెదేపా నాయకులు గుండ్లపల్లి సురేష్,భయ్యా నారాయణ,కోడె వాసు,ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, చాపల శ్రీను, కొండ సోమయ్య, కొల్లు సత్యనారాయణ, రేవంత్‌రెడ్డి, ముత్తవరపు కోటేశ్వరరావు,హరి, రామ్మోహన్, హబీబ్, కొత్త రాంబాబు,ముంద్ర రామారావు, రవి, బాబు, రామయ్య, సహదేవ్, రాంబాబు, రోశయ్య, సుబ్బారావు,వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సూర్యాపేటలో



**ప్రజాపక్షం/సూర్యాపేట :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంతో మంగళవారం జిల్లా కేంద్రంలోని వాణిజ్యభవన్ సెంటర్‌లో తెదేపా నాయకులు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తెదేపా జిల్లా అధ్యక్షులు నాతాల రాంరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగిన జగన్ అరాచక పాలన నేటితో ముగిసిపోయిందన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ పాలనలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చారి, ధరవాత్ వెంకన్న నాయక్, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి గెలుపుతో సంబురాలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** సార్వత్రిక ఎన్నికల పార్లమెంట్ ఫలితాలతో దేశవ్యాప్తంగా భాజపా మ్యాజిక్ ఫిగర్‌ను దాటడం, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమైన భాజపా, తెలుగుదేశం, జనసేన పార్టీల అసెంబ్లీ, పార్లమెంట్ ఫలితాలలో కూడా అధికారానికి కావాల్సిన సీట్లు రావడంతో మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలోని చౌరస్తాలో భాజపా, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి, కేక్ కట్ చేసి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షుడు బొడిగె సాంబశివగౌడ్, మాజీ అధ్యక్షులు వరికుప్పల వెంకటయ్య, మాజీ ప్రధాన కార్యదర్శి జంగిటి మల్లేష్, భూతరాజు భరత్, అంజి నాయక్, లింగం, చందు, జహీర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

**ప్రజాపక్షం/ రామన్నపేట :** మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన జినుక కృష్ణయ్య అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతుని కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. కార్యక్రమంలో నాయకులు కర్రె రమేష్, పోచనబోయిన నరసింహ, తాటిపాముల లింగస్వామి, కిరణ్, నకిరేకంటి ఎల్లయ్య, రవి, హరీష్, కర్రె మల్లేష్, కుమార్, సాయిలు, బర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు..